


# నవభూమి హైదరాబాద్

14 ఫిబ్రవరి,2025 శుక్రవారం|పేజీలు:5

www.epaper.navabhoomi.in


### సర్వేతో 2 కోట్ల మంది బడుగు

# బలహీన వర్గాలను అవమానించారు

- బలహీన వర్గాల ప్రజలను అణిచివేయాలని చూస్తే ప్రజల తరుపున బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని వదిలి పెట్టె ప్రసక్తే లేదు కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తునాం - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్
- ప్రజలు ఆగ్రహాన్ని చూసే,వరంగల్ టూర్‌ను రద్దు చేసుకున్న రాహుల్ గాంధీ



**హైదరాబాద్ - ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో బీఆర్ఎస్ అసెంబ్లీ విప్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ..

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుల గణన పై తమ వైఫల్యాన్ని ఒప్పుకున్నారు.. 200 కోట్ల రూపాయలతో చేపట్టిన సర్వేతో 2 కోట్ల మంది బడుగు బలహీన వర్గాలను అవమానించారు.

.ప్రభుత్వ వైఫల్యం భట్టి మాటలతో తేట తెల్లమయ్యింది.నిపుణుల మాటలను ప్రభుత్వం పెడచెవిన బెట్టింది.. సర్వేను సరిగా చేయడం చేతకాని ప్రభుత్వం మంచి పాలన ఎలా అందిస్తుంది..రేవంత్ సర్కార్ ఏదీ చేసినా తిరోగమనమే.. అన్నింటా ఈ ప్రభుత్వం అభాసు పాలవుతోంది.బీఆర్ఏస్ సహా బీసీ సంఘాలన్నీ రీ - సర్వే కు డిమాండ్ చేశాయి..కులాల జనాభా ను కుట్ర పూరితంగా తక్కువ చేసి చూపించారు..కూడికలు తీసివేతలతో సర్వే ను కుట్ర పూరితంగా మార్చారు.. ప్రజల నుంచి వస్తున్న రీ - సర్వే డిమాండ్ వేరు..ఇపుడు ప్రభుత్వం చెబుతున్నది వేరు.. సర్వేలు దేశ వ్యాప్తంగా ఎన్నో జరిగాయి..విఫలమైంది మాత్రం రేవంత్ ప్రభుత్వం నిర్వహించిన సర్వేనే.. ఎదో మళ్ళీ నాలుగు పేజీలు సర్వేలో జోడించి మమ అనే ప్రయత్నం చేస్తున్నారు...మొదట్నుంచి తప్పులు ఎత్తి చూపే ప్రయత్నం చేసినా ప్రభుత్వం సవరించుకోలేదు.డేడికేటేడ్ కమిషన్ ను నిపుణులతో ఏర్పాటు చేసి రీ - సర్వే చేయాలి.. అపుడే చట్టబద్ధత వస్తుంది. డేడికేటెడ్ కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించి రీ - సర్వే చేస్తేనే న్యాయ స్థానాల్లో నిలబడుతుంది.. కేవలం రాజకీయ ప్రయోజనా ల కోసమే అసబ్లీ ఒక్క రోజు సమావేశాన్ని ఏర్పాటు చేశారు..ఆ రోజు బీసీ రిజర్వేషన్ల పై చట్టం చేస్తారను కుంటే చేయలేదు.. ఇపుడు చట్టబద్ధత గురించి మాట్లాడుతున్నారు..

స్థానిక ఎన్నికల గురించి నిన్న సీఎం నేతృత్వంలో మీటింగ్ పెట్టుకున్నారు.. అందులో కాంగ్రెస్ విజయావకాశాలను సర్వే రిపోర్టుల ఆధారంగా చర్చించారు..సర్వేల్లో కాంగ్రెస్ కు చావు దెబ్బ తప్పదని వచ్చింది.. అందుకే స్థానిక ఎన్నికలను వాయిదా వేశారు..సర్వే లో 70 రకాల ప్రశ్నలు వేశారు.. అందుకే ప్రజలు అందులో ఉత్సాహంగా పాల్గొనలేదు.సరళమైన ప్రశ్నావళి రూపొదించి రీ - సర్వే చేయాలి. కేసీఆర్ హయం లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలందరూ పాల్గొన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ ను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కింది.. అందులో ఏ హామీ పై రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదు. అఖిల పక్ష సమావేశం ఎపుడో నిర్ణయించాల్సింది..రేవంత్ ప్రభుత్వం లీకులు, సాకులు, ఫేకులు ప్రభుత్వంగా మారింది.రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిని నమ్మే పరిస్థితి లేదు, రేవంత్ ప్రభుత్వం కులగణన సరిగా చెయలేదని, రైతుల కిచ్చిన హామీలు అమలు చేయలేదని రాహుల్ గాంధీ తెలంగాణ కు మొహం చాటేశారు..ప్రజల్లో ఆగ్రహాన్ని చూసే రాహుల్ వరంగల్ టూర్ ను రద్దు చేసుకున్నారు..

# మరోసారి కుల గణన సర్వే




**హైదరాబాద్ - ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కుల గణన సర్వే నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో 3.1 శాతం మంది సర్వేలో పాల్గొన లేదని చెప్పారు. గతంలో నిర్వహించిన సర్వేలో పాల్గొనని వారి కోసమే ఈ సారి నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే కుల గణన సర్వే కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇక కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ సర్వేలో వివరాలు వెల్లడించ లేదని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో రాష్ట్రంలో బీసీల శాతం స్వల్పంగా తగ్గినట్లు నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో 2014లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేలో 51 శాతానికి పైగా బీసీలు ఉన్నారని ఆ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం జరిపిన సర్వేలో బీసీల శాతం దాదాపు 5 శాతానికిపైగా తగ్గడంపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కులగణన సర్వే మళ్లీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కుల గణన సర్వే మళ్లీ నిర్వహించాలంటూ కేటీఆర్ డిమాండ్‌పై రేవంత్ కేబినెట్‌లోని పలువురు మంత్రులు మండిపడ్డారు. ఆ క్రమంలో కొండ సురేఖ సైతం కేటీఆర్‌కు కాస్తా ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. కుల గణన సర్వే మళ్లీ నిర్వహించాలంటే.. మీతోపాటు మీ ఫ్యామిలీ దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొండా సురేఖ కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దేశంలో కుల గణన జరగాలని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే.. తెలంగాణలో కుల గణన సర్వే నిర్వహిస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు ఆ పార్టీకి పట్టం కట్టాడు. దాంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ కుల గణన సర్వే నిర్వహించింది. ఈ సర్వేపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఈ నేపథ్యంలో మరోసారి కుల గణన సర్వే నిర్వహించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది.

### హైదరాబాద్ అభివృద్ధిలో

# మరో మైలురాయి

- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు




**హైదరాబాద్ - ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి)** భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని గర్వంగా చెబుతున్నానని అన్నారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని ఇవాళ (గురువారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### బఫర్ జోన్‌లో


# అక్రమ నిర్మాణాలు

- హైడ్రా నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్ టి ఎల్ భూమి కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు
- సర్వే నెంబర్ 110, 112 రాంపల్లి చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్లలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ భవన నిర్మాణాలు
- నాగారం మున్సిపల్ రాంపల్లి గ్రామ చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో అక్రమ భవనాలు
- కబ్జాకు పాల్పడిన అక్రమార్కులకు ఇరిగేషన్ శాఖ అధికారులు వత్తాసు..
- హైడ్రా అధికారులు చెరువుల కబ్జాపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- నాగారం మున్సిపల్ అధికారులు అందిన కాడికి దండుకుంటూ బఫర్ జోన్లో నిర్మాణాలకు అనుమతులు

2



## కొన్ని రోజులు చికెన్ తినవద్దు.. తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ




**హైదరాబాద్, ఫిబ్రవరి 13, నవభూమి ప్రతినిధి-** కోళ్లకు సోకుతున్న వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించిన తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు సూచించింది ఇప్పటికే ఈ వ్యాధి తెలంగాణ, ఏపీలకు వ్యాపించినట్లు సమాచారం. ప్రభుత్వం సాంస్కృత శాఖ ద్వారా అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సయ్యద్ ఫసి హుస్సేన్ అన్నారు కరోనా వైరస్ లో ప్రచారం ఈసారైనా ప్రచారం ఎక్కువ చేర్పించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని కళాబృందల ద్వారా ప్రచారం చేయవలసిన అవసరం ఉందని ఆయన ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు

## అవినాష్ కామర్స్ కాలేజ్ యాజమాన్యంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్‌కు పిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, నవభూమి ప్రతినిధి-** అవినాష్ కాలేజ్ ల పై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ కి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ పిర్యాదు చేసారు, నిబంధనలకు విరుద్ధంగా కాలేజ్ నడుపుతూ, విద్యార్థుల,తల్లిదండ్రులపై, ప్రయివేటు సైన్యంను (బౌన్సర్స్)ను ఏర్పాటు చేసుకొని దౌర్జనానికి దిగుతున్నారు, ఆర్థిక ఇబ్బందుల వలన ఫీజు కట్టని విద్యార్థులను ఇంటర్నల్ ఎక్సమ్స్ రాయనివ్వకుండా ఫీజులను కట్టడానికి ఏమాత్రం సమయం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు, అదేకాకుండా తల్లిదండ్రులను మీ పిల్లల భవిష్యత్ మా చేతులల్ల ఉంది జాగ్రత్త అని బెదిరింపులకు దిగుతున్నారు, సమస్యను పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ హైదరాబాద్ గారికి పిర్యాదు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం,గణపతి బిక్కు మహరాజ్, ఆజాద్ సోషల్ జస్టిస్ పార్టీ వ్యవస్థపక అధ్యక్షులు, ఎర్ర శ్రీవారి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం,పాల్గొన్నారు


## ప్రజా శ్రేయస్సే నా లక్ష్యం : కూన శ్రీశైలం గౌడ్


**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ తన రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజవర్గం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ పలు ఆహ్వానాలు,వినతి పత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.ప్రజా సంక్షేమం కోసం, ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. నియోజవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.. ఇది ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల మేలుకోలే ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో పాటు పాల్గొన్నారు



# బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు

- హైడ్రా నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్ టి ఎల్ భూమి కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు
- సర్వే నెంబర్ 110, 112 రాంపల్లి చెరువు ఎఫ్ టిఎల్ బఫర్ జోన్లలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ భవన నిర్మాణాలు
- నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి గ్రామ చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో అక్రమ భవన నిర్మాణాలు
- కబ్జాకు పాల్పడిన అక్రమార్కులకు ఇరిగేషన్ శాఖ అధికారులు వత్తాసు..
- హైడ్రా అధికారులు చెరువుల కబ్జాపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- నాగారం మున్సిపల్ అధికారులు అందిన కాడికి దండుకుంటూ బఫర్ జోన్లో నిర్మాణాలకు అనుమతులు


Name
Mobile No.
Address :Nagaram,Keesara,Nagaram
Village :NAGARAM
Mandal :KAPRA
Grievance Subject :Legal Redress
Your Grievance is Registered vide Registration no.MCNAG/E/2025/00004 On03-02-2025Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to MC Nagaram



**నాగారం,ఫిబ్రవరి13, (నవభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైడ్రా పేరుకు మాత్రమే అన్నట్టుగా నడుస్తోంది. నిజం మీరు చదివింది సత్యమే... చెరువులను ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ల స్థలాలను ఆక్రమించి భవనాలు నిర్మిస్తే వెంటనే కూల్చేస్తాం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హీరో లెవెల్లో ఇంటర్వ్యూలు ఇచ్చిన అది పేదవారికి మాత్రమే వర్తించినట్టు అనిపిస్తుంది. ఎందుకంటే భూ ఆక్రమణ దారులు కరెన్సీ కట్టలు విసురుతుంటే మున్సిపాలిటీ ఇరిగేషన్ అధికారులు అవి ఏరుకునే పనిలో ఉన్నారేమో తెలియదు కానీ, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు ఆక్రమణలకు అదేనండి భూతల్లిని చెరబట్టిన వారికి వత్తాసు పలుకుతూ ఎఫ్ టి ఎల్ పరిధిలోని భూమిని అక్రమంగా ఆక్రమించిన వారికే సహాయ సహకారాలు అందిస్తున్నారు అనే ఆరోపణలు భారీ ఎత్తున వినిపిస్తున్నాయి. ఇదే చెరువును ఎఫ్.టి.ఎల్ జోన్ లో ఉన్న భూమిని ఆక్రమించి ఏకంగా నాలుగు డూప్లెక్స్ భవనాలను నిర్మించిన ఇదే సమయంలో కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం అసలు ఆ పనికి పూనుకోకపోవడం విడ్డూరంగా కనిపిస్తోంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు అంతస్తుల భవనం జరుగుతుంటే పట్ట పగలే ఎఫ్టిఎల్ జోన్లో ఉన్న భూమిని ఆక్రమించి భవన నిర్మాణాలు చేపడుతుంటే చూడలేని స్థితిలో ఈ అధికారులు ఉండడం దేనికి సంకేతం!? ఏకంగా సిగ్గు లేకుండా చెరువును ఆక్రమించి బఫర్ జోన్ లో తమకు ఇష్ట రీతిగా నిర్మిస్తున్న ఈ బహుళ అంతస్తుల భవనాలపై హైడ్రా ఎందుకు ప్రత్యేక దృష్టి సారించడం లేదో అర్థం కావడం లేదు... సరే హైడ్రాకు తెలియకపోవచ్చు అని చెప్పి హైడ్రాకు స్థానికులు మొరపెట్టుకుంటున్న కనీసం పట్టించుకోవడం లేదు... వివరాల్లోకి వెళ్తే నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 110, 112 రాంపల్లి చెరువు సమీపంలోని ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కి సాయి శ్రీనివాస ఎంక్లేవ్ లో ప్లాట్ నెంబర్ 37, 38, 39 లో ఏకంగా రెండు భవనాలను (డూప్లెక్స్) నిర్మాణంతో యదేచ్ఛంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. రాంపల్లి చెరువు బఫర్ జోన్లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై నాగారం మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని స్థానిక ప్రజలు కమిషనర్ తీరుపై మండిపడుతున్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిన స్థానిక కమిషనర్ అక్రమాలపై కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తుంది. రాంపల్లి చెరువు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలపై స్థానికులు మేడ్చల్ జిల్లా కలెక్టర్ లోని ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన ఈ అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరం. బఫర్ జోన్ లో నిర్మించిన భవనాలపై ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి రాంపల్లి చెరువు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ కాపాడాలని రాంపల్లి స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి

## నేడు గాంధీ భవన్‌లో కులగణనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీ ముఖ్యులు
- విజయవంతం చేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సిబ్బంది పిలుపు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 13, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బిసి కుల గణన, ఎస్సీ వర్గీకరణలపై కాంగ్రెస్ నాయకులకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గాంధీ భవన్, ప్రకాశం హల్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసినట్లు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సిబ్బంది గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నేతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ల ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాలపై సమగ్ర సమాచారం ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , సబ్ కమిటీ చైర్మన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కో చైర్మన్ మంత్రి దామోదర్ రాజా నర్సింహ, సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవి లతో పాటు ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ పాల్గొని ప్రజెంటేషన్ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి లు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజక వర్గ బాద్యులు, పోటీ చేసిన అభ్యర్థులు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు, డీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే లు, కార్యవర్గ ప్రతినిధులు, అధికార ప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ విధిగా పాల్గొనేలా డీసీసీ అధ్యక్షులు బాధ్యత తీస్కొని విజయవంతం చేయాలని మనవి చేశారు.

## కాచవరంలో ఘనంగా శివాలయ ప్రతిష్ఠ

**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 13**: మండల పరిధిలోని కాచవరం గ్రామంలో గ్రామానికి చెందిన దేవరాల గోపాలరావు ఆధ్వర్యంలో శివాలయ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్టలు గురువారం ఘనంగా నిర్వ హించారు.గ్రామంలో నూతనంగా శివాలయం నిర్మించేందుకు గోపాలరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు కమిటీగా ఏర్పడి,గ్రామస్తుల దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించారు.ఈ ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి గ్రామానికి చెందిన ఆడపడుచులు బుధవారం రాత్రికే గ్రామానికి చేరుకున్నారు.గ్రామంలో బంధుమిత్రులు,ఆడపడుచుల రాకతో సందడి నెలకొంది.ప్రతి ఇంటిలో మామిడి తోరణాలు కట్టి స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.ఈ ఆలయ నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు,రైతుల

## న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తున్న అడ్వకేట్ : హరికృష్ణ



ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి- రంగారెడ్డి జిల్లా న్యాయస్థానం కోర్టులో న్యాయమూర్తి పై దాడి ఘటనను అడ్వకేట్ హరికృష్ణ తీవ్రంగా ఖండించారు. ఒక కేసులో కరణ్ సింగ్ అనే వ్యక్తికి రంగారెడ్డి కోర్టులో ఎడిజే కోర్టు న్యాయమూర్తి హరీష మహిళా జడ్జ్ అతనికి జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని నిందితుడు కరణ్ సింగ్ జడ్జి పై చెప్పు విసరడం చాలా దారుణమైన సంఘటన ఈ విషయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ దేశంలో న్యాయమూర్తులకు న్యాయవాదులకు సరైన రక్షణ లేకుండా పోయింది. న్యాయం చేయడం కోసం న్యాయమూర్తులు ఉంటారు వారిపై ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం. న్యాయమూర్తులకు న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కక్షిదారుల నుంచి నేరస్తుల నుంచి రక్షణ కల్పించాలని మేము ప్రధానంగా డిమాండ్ చేస్తున్నాం నిందితున్ని తీవ్రంగా శిక్షించాలని కోరుకుంటున్నాం. అడ్వకేట్ హరికృష్ణ మాట్లాడుతూ నేటికీ ఈ సమాజంలో నేరాలు వాటి గల శిక్షలు గురించి ప్రజల్లో ఎలాంటి అవగాహన లేదని అందుకే చాలా దారుణాలు జరుగుతున్నాయని చెప్పడం జరిగింది.

## ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌ను కలిసిన చింతల్, కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య నూతన కార్యవర్గ సభ్యులు





**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నూతనంగా ఏర్పడిన చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు ఈ రోజు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘం అభివృద్ధికై తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, సంఘంలోని ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉంటూ ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటపరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు ఎడుకుల కృష్ణమూర్తి గుప్త, గౌరవ అధ్యక్షులు గోపన్న మురలీకృష్ణ గుప్త, అధ్యక్షులు జూలూరి విజయ గుప్త, మన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజ్ గుప్త, కోశాధికారి కృష్ణ కుమార్ గుప్త, వైస్ ప్రెసిడెంట్ జూలూరి వీరేందర్ గుప్త, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముడికి సిద్ది రాములు గుప్త, కార్యవర్గ సభ్యులు ఎర్రం రమేష్ గుప్త, ఎర్రం రాజయ్య గుప్త, సత్యప్రసాద్ గుప్తా, భద్రయ్య గుప్త, శ్యామల రాజు గుప్త, శ్రీరాములు రమేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు

## విశ్వవిద్యాలయంలో క్రీడోత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

- జేఎన్టీయూ హెచ్ రిజిస్టర్ కె .వెంకటేశ్వర్ రావు
- సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వారోత్సవాల సందర్భంగా ప్రారంభమైన క్రీడోత్సవాలు
- ఉత్సవాలకు హాజరైన జేఎన్టీయూ హెచ్ అధ్యాపకులు, విద్యార్థి సంఘ నాయకులు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 13, (నవభూమి ప్రతినిధి) :** విశ్వవిద్యాలయం లో క్రీడ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని జేఎన్టీయూ హెచ్ రిజిస్టర్ కె . వెంకటేశ్వర్ రావు అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వారోత్సవాల సందర్భంగా గురువారం క్రీడ ఉత్సవాలను జేఎన్టీయూ హెచ్ విశ్వవిద్యాలయం లో రిజిస్టర్ కె .వెంకటేశ్వర్ రావు పాల్గొని, బంజారా ధర్మ గురు సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూల మాల వేసి పూజ చేసి ప్రారంభించారు. క్రీడ ఉత్సవాలలో భాగంగా వాలి బాల్ ఆట ను రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి క్రికెట్, చదరంగం, క్యారం, షాట్ పుట్, త్రో బాల్, హ్యాండ్ బాల్, వ్యాసరచన, ముగ్గుల పోటీలు తదితర ఆటల పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఎచ్ ఓ డి డాక్టర్ రాంజీ నాయక్, ప్రొఫెసర్ గిరిధర్, ఎస్సీ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ ప్రో. మాధవి కుమారి, బంజారా విద్యార్థి సంఘం చైర్మన్ ధారావత్ నరేందర్ నాయక్, వ్యవస్థాపకులు భూక్యా రాజ్ కుమార్, జేఎన్టీయూహెచ్ పూర్వ అధ్యక్షులు లకావత్ భానుప్రకాష్ నాయక్, జేఎన్టీయూ హెచ్ బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షులు ధారావత్ వినోద్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ ఆకాశ్ నాయక్, సింహాద్రి నాయక్ గేమ్స్ కోఆర్డినేటర్స్ బాయ్స్ శశికుమార్, గౌతమ్, సురేష్, జీవన్, మోహిత్, రాహుల్, తిరుపతి, గర్ల్స్ గేమ్స్ కోఆర్డినేటర్లు ప్రణీత, అనుష, లైలా, సంధ్య, వైశాలి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకై పోరాడాలి



**హైదరాబాద్, ఫిబ్రవరి 13, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ని ని ఎర్రవళ్ళి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కై పోరాడాలి డా.దూదిమెట్ల బాలరాజు యాదవ్ కు అధినేత కెసీఆర్ సూచించారు తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వము అమలు చేస్తున్న పథకాలు,నిర్వహణ తీరులో లోపాలు,50 శాతం మంది రైతులు రైతు బంధు,రైతు ఋణం మాఫీ కాక రైతులు గందరగోళానికి గురవుతున్నారని గత ప్రభుత్వం దరణి సమాచారం ప్రకారం గుంట భూమి వున్న రైతు నుంచి భూమి వున్న రైతులు పరిస్థితి ని అర్థం చేసుకొని సరియైన సమయంలో రైతు బంధు అందించినట్లు, కంటి వెలుగు,కెసిఆర్ కిట్,పింఛన్,హాస్పటల్ లో వసతులు,హస్టల్లో సన్నబియ్యం ప్రజలకష్టాలు ,రూపూమాపటం కోసం,విద్యార్థుల భవిష్యత్తు కోసం రూపొందించిన పథకాలు కెసిఆర్ యాది చేశారు బలహీన వర్గాల ను వారి ఆర్థిక స్థితి అంచనా వేయడం కోసం సకల జనుల సర్వే చేసి అనేక పథకాలు ప్రవేశపెట్టటం జరిగిందని,నేడు మాత్రం కులగణన పేరుతో బిసి జనాభా తగ్గించడం దురదృష్టకరం,ఉద్యమ పార్టీ గా నాడు అన్ని రకాల ప్రజల సమస్యలు ప్రభుత్వం తన సమస్యలు గా స్వీకరించి పరిష్కారం చూపితే,నేడు ప్రజల సమస్యలు గాలికి వదిలేసి తమ స్వంత ఎజెండాతో కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగుతున్నారు అని రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న చర్యలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తున్న విపరీతమైన అనాలోచిత చర్యలు రాష్ట్రం అభివృద్ధి తిరోగమన దిశగా పయనిస్తున్న తీరు,ఉద్యమ అకాంక్షలు నెరవేరకపోవడం దురదృష్టకరం అని కెసీఆర్ పేర్కొన్నారు రాష్ట్రంలో రైతాంగం,వాన్తల్లో విద్యార్థులు,ఆటోడ్రైవర్లు,కి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కెసిఆర్ కి తెలపటం జరిగింది ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్‌పై ఉద్యమ పంథాను ముందుకు తీసుకెళ్లాలని సూచించడంతో పాటు పార్టీ అండగా ఉంటుందని డా.దూదిమెట్ల బాలరాజు యాదవ్ కు దైర్యం చెప్పారు. డా.దూదిమెట్ల బాలరాజు యాదవ్

మాజీ కార్పోరేషన్ చైర్మన్

## అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తా: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకల్లో, వివాహ వేడుకలు మరియు పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు

## ఆరు గ్యారంటీల అమల కొరకు ఈనెల 20న చలో హైదరాబాద్

**గుండాల ఫిబ్రవరి 13 నవభూమి:** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే వందరోజులల్లో అమలు చేస్తామని ప్రకటించింది కానీ అధికారంలోకి వచ్చి14 మాసాలైనా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం, జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి అరెం నరేష్ అన్నారు. ఈ సందర్భంగా రోల్లగడ్డ గ్రామంలో జరిగిన గ్రూప్ మీటింగ్లో వీరు మాట్లాడుతూ రైతు భరోసా 15000 ఎకరాకు, మహిళలకుమహాలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళకు నెలకు 2500, వృద్ధాప్య పింఛన్ 4000, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, కొత్తగా పెళ్లి అయిన వధూ,వరులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం లాంటి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఈ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ హామీల అమలు కొరకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమంకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిరసన తెలిపి అధికార కాంగ్రెస్ పార్టీకి కళ్ళు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ మండల నాయకులు పునెం పొట్టయ్య, భూక్యా వెంకన్న, పూణెం నరసయ్య (పటేల్) ఈసం రామస్వామి, ఈసం గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాలల ప్రపంచ రక్తహీనత అవగాహన అవసరం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, నవభూమి ప్రతినిధి–** ఇండియాలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలు నిమోనియా వల్ల చనిపోతా రని నీలోఫర్ ఆస్పత్రి సూపరిండెండెంట్ డాక్టర్ రవికుమార్ తెలిపారు, ఒకవేళ ఎనిమియా వచ్చిన వాళ్ళకిని రక్తం కూడా చాలా తక్కువగా ఉంటే దానివల్ల వచ్చే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటది అందువలన రక్తహీనత లేకుండా చూసుకోవడం చాలా సులభం ప్రతి ఆరు నెలలకి చిన్నపిల్లల్లో నట్టలు లేకుండా మందులు వేసుకోవాలి రక్తం లో హిమోగ్లోబిన్ 12 - 14 ఉంటే మంచిది ఈ హిమోగ్లోబిన్ తయారవ్వటానికి ముఖ్యమైన పదార్థం ఐరన్ పదార్థాలు తినాలి అంటే ఆకుకూరలు బెల్లం తోటకూర చుక్కకూర ఇందులో ఐరన్ కంటెంట్ చాలా ఎక్కువగా ఉంటాది ఐరన్ కాంబినేషన్లో ప్రభుత్వం ఎట్లాగ ఇస్తా ఉంది అది తీసుకోవాలి

## మాల బంటి కుటుంబాన్ని కలవండి

**జిల్లా కలెక్టర్,ఎస్పిలకు హైకోర్టు ఆదేశం**

**బాధితుల పక్షాన వాదించిన హైకోర్టు న్యాయవాది దివాకర్**





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 13 :** కుల దురహంకార హత్యకు గురైన మాల బంటి కుటుంబాన్ని కలువాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లను హైకోర్టు గురువారం ఆదేశించింది. మాల బంటి అలియాస్ కృష్ణ బార్య బార్గవి కుటుంబం సభ్యులు హైకోర్టు ను ఆశ్రయించారు. బాధితుల తరపున హైకోర్టు న్యాయవాది ఎద్దు దివాకర్ వాదిస్తూ బంటి హత్య జరిగి దాదాపు ఇరవై రోజులు అవుతున్న బాధిత కుటుంబాన్ని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం ప్రకారం జిల్లా కలెక్టర్, ఎస్పీ లు పరామర్శించి భరొసా కల్పించలేదన్నారు.మూడు వారాలలో కుటుంబాన్ని కలిసి వారికి భరొసా కల్పించాలని ఆదేశించారు. హత్య జరిగిన తర్వాత దివాకర్ అధ్వర్యంలో నిజ నిర్ధారణ చెసి బాధితులను పరామర్శించి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించేవరకు బాధితుల పక్షాన నిలిచిన న్యాయవాది దివాకర్ ను హైకోర్టు ఆవరణలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అభినందించారు.

## కొలను కలిసిన ఎన్టీఆర్ నగర్ కాలనీ నాయకులు

**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి)** 191 నివాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో పలు సమస్యలను వివరించడం జరిగింది. దీనికి కెఎస్ఆర్ సానుకూలంగా స్పందించారు. శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, లక్ష్మి, కాళీమా, దశరథ్, సుధాకర్, మోహన్, రాజేందర్, కోటేష్, శివ, ఉదయ్, ప్రేమ్, ఉదయ్, అంబిక, పాపమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.



# మైక్రోసాఫ్ట్ నూతన భవనం ప్రారంభోత్సవం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, నవభూమి ప్రతినిధి–** హైదరాబాద్ లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణం హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉంది. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుంది. మీరు హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయి. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను.భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే. మైక్రోసాఫ్ట్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఏఐ ఫౌండేషన్ అకాడమీతో కూడిన ను ప్రారంభించడంలో భాగస్వాములుగా ఉన్నాయి. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ను ఉపయోగించనున్నాయి.

ఈ పెట్టుబడి మా స్టార్టప్ ఎకోసిస్టమ్ బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్ మరియు గ్లోబల్ నెట్వర్క్ యాక్సెస్ ను ఇస్తుంది. మా ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని గర్వంగా చెబుతున్నా. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుంది. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్ కు ధన్యవాదాలు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్ కు తోడవుతుంది.

# రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయండి

- వైమానిక రంగానికి ప్రోత్సాహం
- ఆక్రమణకు గురవుతున్న ఆర్ అండ్ బి ఆస్తుల సంరక్షణకు చర్యలు చేపట్టండి
- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మేరకు రహదారుల నిర్మాణం చేపట్టండి
- నిధుల కొరత లేదు.. పనులు పూర్తవుతున్న కొద్ది కేటాయింపులు చేస్తాం
- ఆర్ అండ్ బి శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, నవభూమి ప్రతినిధి–** రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖ ప్రీ బడ్జెట్ సంవత్సరం పలు అంశాలు చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు డి పి ఆర్, 3%ం% డిజైన్లు వంటి పనులు వేగవంతం చేయండి, నిధుల కొరత లేదని వారు తెలిపారు. ఎంత వేగంగా పనులు చేపడితే అంత వేగంగా నిధులు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి శాఖకు ఉన్న ఆస్తులపై నివేదిక రూపొందించండి, పెద్ద సంఖ్యలో ఉన్న విలువైన ఈ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు అన్ని స్థాయిల్లో చర్యలు చేపట్టాలని ఇరువురు మంత్రులు ఆదేశించారు. (హైబ్రిడ్ యాన్యూటీ హెడ్) రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి వచ్చే రహదారులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. వివిధ పనులపై ప్రతిరోజు వేలాదిమంది జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ కు వివిధ పనుల కోసం వస్తుంటారని వివరించారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు పనులు చేపట్టి నిధులు సద్వినియోగం చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తీసుకువచ్చాం, గత పది సంవత్సరాలు పాలించిన వారు ఈ సబ్ ప్లాన్ చట్టాన్ని నిర్లక్ష్యం చేశారని తెలిపారు. తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చట్టం నిధుల మేరకు స్థానికంగా పనులు చేపడుతున్న విషయాన్ని ఆ ప్రాంత నేతలు, ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఆర్ అండ్ బి శాఖ అధికారులపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణానికి ఆర్ %డ% బీ శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో ఏవియేషన్ రంగానికి తగిన ప్రోత్సాహం అందిస్తామని మంత్రులు తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్ రాజ్,డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్,సెక్రటరీ దాసరి హరిచందన, ఆర్థిక శాఖ సెక్రెటరీ హరిత తదితరులు పాల్గొన్నారు.

**హాస్టల్ల, గురుకులాల అద్దె భవనాల బకాయిలు వెంటనే చెల్లిస్తాం**

**గురుకులాల్లో ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెట్టండి**

**ఉద్యోగ కల్పన కేంద్రాలుగా స్టడీ సెంటర్లో ఉండాలి**

బీసీ సంక్షేమ, రవాణా శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్ల, గురుకులాల అద్దె బకాయిలు వీడు వెంటనే చెల్లిస్తాం, ప్రతిపాదనలు తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రీ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో మరమ్మతులు చేపట్టాలి, కిటికీలు, ప్రధాన ద్వారాలు కూడా దోమతెరలు ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన నిధులు వెంటనే కేటాయిస్తామని మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్లు తెలిపారు. బీసీ స్టడీ సెంటర్లు ఉద్యోగ కల్పన కేంద్రాలుగా ఉండాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాబ్ క్యాలెండర్ను అనుసరించి స్టడీ సెంటర్లలో కోచింగ్ నిర్వహించాలని కోరారు. డీఎస్సీ, బ్యాంకింగ్ వంటి పరీక్షల పైన దృష్టి సారించాలని ఆదేశించారు. గురుకులాల్లో ఒకేషనల్ కోర్సులు ప్రవేశం పెట్టడం మూలంగా ఉపాధి లభించే అవకాశం ఉందని మంత్రులు అభిప్రాయపడ్డారు. రెగ్యులర్ కోర్స్ తో పాటు ఒక కోర్స్ ఒకేషనల్ కోర్సులకు కేటాయించాలని.. అందుకు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. రెసిడెన్షియల్ పద్ధతిలో విద్యార్థులు పూర్తిగా అందుబాటులో ఉంటున్న నేపథ్యంలో ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెడితే ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సుల కొనుగోలు.. వాటి నిర్వహణకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్స్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. ఆర్టీసీ ఆస్తులు.. నిర్వహణ, ఆదాయ వనరులపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్,
ఆర్టీసీ ఎండి సజ్జనార్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మా బిడ్డని త్వరగా అప్పగించేలా చూడండి

**కొత్తగూడెం ఫిబ్రవరి 13 నవభూమి ప్రతినిధి:** బూర్గంపాడు కస్తూరిబా పాఠశాలలో అదృశ్యమైన ఇంటర్మీడియట్ విద్యార్థిని త్వరగా వెతికి మా అమ్మాయిని తమకు అప్పజెప్పాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం డీఈఓ కి వినతిపత్రం ఇచ్చారు. స్పెషల్ ఆఫీసర్ని కస్తూరిబా పాఠశాల కళాశాల బూర్గంపాడు వార్డెన్ ని సస్పెండ్ చేసి హాస్టల్లో గురుకులాల్లో ఆశ్రమ పాఠశాలలో కస్తూరిబా పాఠశాలలో తల్లి లేదా తండ్రి మాత్రమే వస్తే పిల్లలని ఔటింగ్ కి పంపించాలని, చుట్టాల పేరుతో ఎవరు వచ్చినా మహిళ విద్యార్థినీలను బయటికి పంపించకూడదని కోరారు.అమ్మాయి మిస్సై 13 రోజులు అవుతున్నప్పటికీ కనీసం పోలీసు వాళ్ళు కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మరియు వార్డెన్లపై కస్తూరిబా పాఠశాలల కళాశాలల జిల్లా అధికారి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఖచ్చితంగా కస్తూరిబా పాఠశాల స్పెషలాఫీసర్ ని వార్డెన్ ని క్లాస్ టీచర్ని సస్పెండ్ చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో డీఈఓ కి వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన దాంట్లో తల్లితండ్రులు కుల పెద్దలు, శివశంకర్ పాల్గొన్నారు



# బాచ్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతుల నిర్మాణాల కోసం సర్వే నిర్వహించిన అధికారులు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి ప్రభుత్వ పాఠశాల అదనపు క్లాస్ రూమ్ లో నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించడం కోసం రెవెన్యూ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఆధ్వర్యంలో జాయింట్ సర్వేప్రజాస్తులు కాపాడటమే కాకుండా పేద మధ్యతరగతి ప్రజలు చదువుకుని స్కూలు భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని అడిషనల్ కలెక్టర్ పలుమార్లు కలిసి విన్నవించిన ఫలితమే ప్రభుత్వ స్థలం కేటాయించడం కోసం సర్వే చేయడం జరిగింది, సర్వే సందర్భంగా ఎమ్మార్వోవాటర్ వర్క్స్ విద్యాశాఖ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది,బాచుపల్లి, ప్రభుత్వ స్కూల్ నందు అదనపు తరగతుల కోసం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కొరకు సర్వే చేయడానికి ఉత్తర్వులు ఇచ్చిన అడిషనల్ కలెక్టర్ %�d% ఎమ్మార్వో రెవెన్యూ సర్వే అధికారులకు విద్యాశాఖ అధికారులకు ఆకుల సతీష్ ధన్యవాదాలు తెలిపారు..

# కూన శ్రీశైలం గౌడ్‌ని కలిసిన కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ క్రిష్ణారెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 13:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ క్రిష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన కమిషనర్ కి శుభాకాంక్షలు తెలియజేసి..విధి నిర్వహణలో ప్రజలకు మరియు కొంపల్లి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు..ఈ సమావేశంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన కమ్మ సంఘం కార్యవర్గం

**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 13:** ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం నూతన కమిటీ గురువారం బాధ్యతలు స్వీకరించింది. సంఘ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు తీసుకున్నారు. తర్వాత సంఘం చేపట్టబోయే కార్యక్రమంల గురించి చర్చించారు. అందరి సహకారంతో కార్యక్రమంలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మల, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, పోతినేని భూమేశ్వర్ రావు, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి ప్రసాద్, తుమ్మలపల్లి నాగేశ్వరావు, కోలేటి నవీన్, కమ్మ సంఘం మాజీ అధ్యక్షులు వేజెళ్ళ సురేష్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టాలి

■ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు





**ములకలపల్లి ఫిబ్రవరి 13 నవభూమి:** తునికాకు ట్రైనింగ్ పనులు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు గౌరి నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి ఆఫీస్ స్టాఫ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు సేకరణ గిరిజనులకు, గిరిజనేతరులకు రెండో పంటగా ఉంటుందని నేటికీ ప్రూనింగ్ పనులు ప్రారంభించకపోవడంతో గిరిజనులు, గిరిజనేతర ప్రజలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం తునికి ఆకు సేకరణకు టెండర్లు పిలిచి సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు గిరిజనేతరులకు తునికాకు సేకరణ వల్ల ఒకొక్క కుటుంబానికి 20 నుంచి 50 వేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి నెల చివరి వారంలో తునికాకు కొమ్ముకొట్టుడు పనులు ఇప్పటికే ప్రారంభం కావాల్సి ఉండగా ప్రభుత్వం నేటికీ కొమ్ము కొట్టుట పనులు ప్రారంభించపోవాడంతో ప్రాంతంలో ఉన్న గిరిజనులు, గిరజనేతర ప్రజలకు తనికాకు సేకరణ ఉపాధిని కోల్పోయే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే తునికాకు కొమ్ము కొట్టుట పనులు ప్రారంభించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కట్ట రేటు పెంచాలని, పెండింగ్ లో వున్న బోనస్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొడియం వెంకటేశ్వర్లు, గడ్డం వెంకటేశ్వర్లు, శనగాని వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ చట్టాలను అమలు చేయాలి

■ ఏజెన్సీలో ఇసుక మాఫియా

అధికారుల నిర్లక్ష్యం, ఆదివాసీ చట్టాలు నిర్వీర్యం



**గుండాల ఫిబ్రవరి 13 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాద్రి జిల్లా అత్యవసర సమావేశం జిల్లా అధ్యక్షులు విసి దొర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఈసాల సురేష్ పాల్గొని మాట్లాడుతూ గుండాల మండలం లో గల జీవనది అయిన కిన్నెర సాని వాగులో అక్రమ ఇసుక వ్యాపారాలు రాజ్యం ఏలుతుంటే, చట్టాలను అమలు చేయవలసిన మండల స్థాయి మరియు జిల్లాస్థాయి అధికారులు, అదేవిధంగా ప్రశ్నించాల్సిన ఆదివాసి రాజకీయ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వారి పని కానట్టు, నిర్లక్ష్యం వహించడం వల్ల కొంతమంది గిరిజనేతర బడా బాబులు ఎటువంటి అనుమతులు లేకుండా ఏజెన్సీ ఆదివాసి చట్టాలను మరియు వోల్టాచట్టం, గ్రౌండ్ వాటర్, మైనింగ్, పర్యావరణం, పీసాచట్టం,1/70 చట్టం చట్టాలను తుంగలో తొక్కి, ఆదివాసీలకు, ప్రభుత్వానికి చెందవలసిన కోట్ల రూపాయల విలువ గల ఇసుకను వ్యాపారం చేస్తుంటే, ఈ ప్రాంతంలో ప్రజాస్వామ్యం, ప్రభుత్వ పరిపాలన ఉన్నట్టా? లేనట్టా? అని ప్రశ్నించారు. ఆదివాసుల చట్టాలను హక్కులను కాపాడవలసిన అధికారులు స్థానిక రాజకీయ నాయకులే మైదాన ప్రాంత గిరిజనేతరులను ప్రోత్సహించి వారు ఇచ్చే ముడుపుల కొరకు చట్టాలను లెక్క చేయక దోచిపెడుతున్న రాజకీయ నాయకులకు ఆదివాసి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ చట్టాలపైన అవగాహన కల్పించవలసిన పీసా కోఆర్డినేటర్లు చేత ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గుండాల,ఆళ్లపల్లి, మణుగూరు, పినపాక చర్ల, దుమ్ముగూడెం లలో చైతన్య కార్యక్రమాలు చేపట్టి ఇలాంటి అక్రమ వ్యాపారం సాగించే విధంగా గిరిజనేతలను ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధులకు బుద్ధి చెప్పే రోజులు తొందరలోనే ఉన్నాయని, దానిని గమనించి కొన్ని రాజకీయ పార్టీలు మసులుకోవాలని, లేకపోతే ఈ ప్రాంతంలో వారి పార్టీలకు ముప్పు తప్పదని హెచ్చరించారు. ఆదివాసి చట్టాలను తుంగలో తొక్కి రాజకీయ నాయకుల బెదిరింపులకు తలొగ్గి, అర్ధరాత్రి రిస్క్ చేసి అక్రమ ఇసుక తరలిస్తున్న వారిని పట్టుకుని మండల ఆఫీసర్లకు అప్పచెప్పిన యువతను ప్రోత్సహించడం మాని, దొంగలకు కొమ్ము కాసి వారి పైన ఎటువంటి యాక్షన్ తీసుకోకుండా ఎటువంటి చర్యలు లేకుండా వదిలి పెడుతున్న మండల స్థాయి అన్ని శాఖల అధికారుల పైన కలెక్టరకి, పిఒకు, కమిషనర్లకు కంప్లైంట్ చేసి వీరిపైన చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. గుండాల మండలానికి వచ్చిన ఉపాధి హామీ రోడ్లు నిర్మాణ పనులను స్థానిక ఆదివాసీల చేతనే నిర్మించాలి, లేకపోతే ప్రభుత్వ అధికారుల చేత నిర్మించాలి .అంతేగాని స్థానికేతరులైన గిరిజనేతర వ్యక్తుల చేత సీసీ రోడ్ల నిర్మాణం చేపడితే కచ్చితంగా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి సోలం రామారావు, గుండాల మండల అధ్యక్షులు పునెం రమనబాబు, మణుగూరు కార్యదర్శి కంగల ప్రవీణ్, టేకులపల్లి కార్యదర్శి కొరం సమ్మయ్య, గొగ్గెల సుధాకర్, జబ్బ సుదర్శన్, కొడెం రమేష్, వేణు మొదలగువారు పాల్గొన్నారు.

# హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్ మహాసభను జయప్రదం చేయాలి

■ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 13:** ఈ నెల 21న ఖమ్మంలో జరుగు తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సుమారు 5 లక్షల పైగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి హమాలీలు ఉన్నారు వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కు లేక వెట్టిచాకిరిగా చేస్తున్న పరిస్థితి ఉంది, వారి సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్లు వర్కర్స్ యూనియన్ టియుసిఐ అనుబంధం అనేక పోరాటాలు వహించింది ఆ పోరాటాల వారసత్వం కలిగిన ఖమ్మం నగరంలో ఫిబ్రవరి 21నా ఖమ్మం స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర మహాసభ 300 మంది హమాలీ ల తో జరుగుతుంది ఈ మహాసభ పోస్టర్ను ఈరోజు ఆవిష్కరించడం జరిగింది. అనంతరం తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాదిమంది కార్మికులు తన శ్రమను ధారపోస్తున్నప్పటికీ శ్రమవుదగ్గ ఫలితం లేని పరిస్థితి ఉంది నేడు రాష్ట్రంలో అధికారం ఉన్నటువంటి ప్రభుత్వం నిత్యవసర వస్తువు ధరలను విపరీతంగా పెంచి పరిస్థితి ఉన్నది. ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కార్మికులు పస్తులతో ఉండి పనిచేస్తున్న పరిస్థితి ఉంది, ఈ స్థితిలోనే ఖమ్మం నగరంలో జరగబోయే మహాసభల్లో హమాలీ సమస్యల మీద సమగ్రంగా చర్చించి భవిష్యత్తులో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అమలు కనీస వేతన చట్టం అమలు చేయాలని హమాలీలకు కూడా అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇల్లు కట్టించాలని రేషన్ కార్డ్ ఇవ్వాలని డిమాండ్స్ తోనే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమం కూడా నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది ఈ మహాసభలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ లు అందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసు, జిల్లా నాయకులు బొమ్మకంటి రమేష్, జలగం రాంబాబు, మురుకలపల్లి లక్ష్మీనారాయణ, లచ్చయ్య, పాక లింగయ్య, ఐలయ్య, రవి, దాసు, రమేషు, శ్రీను తదితరులు పాల్గొన్నారు